రంగనాయకుల ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

ఆలయ శంకుస్థాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే ఉత్తమ్‌పద్మావతిరెడ్డి

నడిగూడెం, జనవరి 5 : మండలంలోని సిరిపురంలో చేపట్టిన రంగనాయకుల స్వామి నూతన దేవాలయ నిర్మాణానికి ఎమ్మెల్యే ఉత్తమ్‌పద్మావతి రెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆలయాల్లో దూపదీప నైవేద్యాలకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనంతరం గ్రామ పంచాయతీలో ప్రజా పాలన కార్యక్రమాన్ని పరిశీలించారు. సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, సర్పంచ్ మొక్కా లక్ష్మి వీణభిక్షపతి పాల్గొన్నారు.

వీరబాబు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

కార్యకర్తలకు అండగా ఉంటా

● మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్‌నగర్, జనవరి 5 : బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. పట్టణంలో ఇటీవల మృతి చెందిన 13వ వార్డుకు చెందిన గోసుల వీరబాబు, 11వ వార్డుకు చెందిన పశ్య వెంకట్‌రెడ్డి కుంటుంబాలను శుక్రవారం ఆయన పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్, మాజీ కౌన్సిలర్ మీసాల కిరణ్, నాయకులు కెఎల్ఎన్ రెడ్డి, చంద్రమౌళి, రాంబాబు పాల్గొన్నారు.

మేళ్లచెర్వు పంచాయతీ రికార్డులు స్వాధీనం

రికార్డులు పరిశీలిస్తున్న అధికారులు

మేళ్లచెర్వు, డిసెంబర్ 5 : మేళ్లచెర్వు గ్రామ పంచాయతీ కార్యాలయ రికార్డులను కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ నేతృత్వంలో అధికారులు శుక్రవారం పరిశీలించారు. పలు అంశాల్లో అవకతవకలు జరిగాయంటూ జిల్లా కలెక్టర్‌కు పలు ఫిర్యాదులు అందడంతో ఆయన ఆదేశం మేరకు పరిశీలన చేసి రికార్డులను స్వాధీనం చేసుకున్నట్లు ఆర్డీఓ తెలిపారు. పూర్తి విచారణ అనంతరం నివేదికను కలెక్టర్‌కు అందించనున్నట్లు చెప్పారు. ఆయన వెంట సూర్యాపేట డీఎల్‌పీఓ సాంబిరెడ్డి ఉన్నారు.

విద్యార్థుల పఠనా సామర్థ్యాన్ని పెంపొందించాలి

● రాష్ట్ర రిసోర్స్ పర్సన్ సైదిరెడ్డి

నేరేడుచర్లలో మాట్లాడుతున్న రాష్ట్ర రిసోర్స్ పర్సన్ సైదిరెడ్డి

నేరేడుచర్ల, జనవరి 5 : విద్యార్థుల పఠనా సామర్థ్యాన్ని పెంపొందించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని రాష్ట్ర రిసోర్స్ పర్సన్ సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం నేరేడుచర్ల జడ్పీహెచ్ఎస్‌లో ప్రాథమిక స్థాయి పాఠశాల సముదాయ సమావేశాన్ని కాంప్లెక్స్ హెచ్ఎం బట్టు మధు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల స్థాయిలో ఎఫ్.ఎల్.ఎన్ కార్యక్రమాల అమలు, పాఠ్య పుస్తకాలు, ఉపాధ్యాయ కరదీపిక, అభ్యసన పుస్తకంపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఎస్ఓ సత్యనారాయణరెడ్డి, ఆర్పీలు షఫీ, శ్రీధర్, సీఆర్పీ పద్మ, కాంప్లెక్స్ పరిధి పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గీత కార్మికులందరికీ లైసెన్స్

కౌండిన్య గౌడ సంఘం జాతీయ అధ్యక్షుడు ప్రసాద్‌గౌడ్


గీత కార్మికులు లైసెన్స్‌కు దస్తాలు తీసుకుంటున్న ప్రసాద్‌గౌడ్

మునగాల, జనవరి 5, అర్హులైన గీత కార్మికులందరికీ లైసెన్సులు ఇప్పించడం జరుగుతుందని కౌండిన్య గౌడ సంఘం జాతీయ అధ్యక్షుడు కెఎల్ఎన్ ప్రసాద్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం మండలంలోని ఆకుపాముల గ్రామంలో గీత కార్మికుల నుంచి లైసెన్సు కోసం దరఖాస్తులు తీసుకున్నారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు పోలంపల్లి వీరేందర్, పోలంపల్లి సైదులు, బాబు, వెంకటేశ్వర్లు, నాగేశ్వర్‌రావు, సైదులు, కోటేశ్వర్‌రావు, దొంతగాని సైదులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

FLAT FOR SALE
★HAYATHNAGAR: Walkable Distance, Vijayawada Highway, Beside Bus Stop, Sup. Luxurious 3 BHK Flats, Ready to move, 2 side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-314488

వధువు కావలెను
అమ్మాయి కావలెను. 1వ కోమట్ల అబ్బాయి 35Y. M.Sc., M.Ed. జూ॥, డిగ్రీ కాలేజీ ప్రైవేట్ లెక్చరర్, 20 వేలు, ఆస్తి 30 లక్షలు, నల్లగొండ. 9121325068.
NLG-

PLOT FOR SALE
★చౌటుప్పల్ మండలంలోని చిన్నకొండూరు గ్రామంలో 340 Sq.yards, East Facing ప్లాట్ అమ్మబడును. గ్రామపంచాయతీ దృవీకరణ ఉంది. కావలసినవారు సంప్ర: సి.హెచ్. ఫణికుమార్ రెడ్డి, ఫోన్: 9573755622 / 9959055622.
NT-314396

పేరు మార్పు
నరేష్ తండ్రి A.C.నర్సింగ్ రావు, నివాసం. ఇంటి నంబర్:11-160/25 BJR నగర్, మల్కాజ్‌గిరి, K.V.రంగారెడ్డి, తెలంగాణ-500047 (7569658703) నాపేరును A.C.నరేందర్ స్వామిగా మార్చనైనది..
NLG-

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319407-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలి

● ఎమ్మెల్యే మందుల సామేల్

అర్వపల్లి : ప్రజా పాలనతో పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. అర్వపల్లి మండలం తిమ్మాపురంలో నిర్వహించిన గ్రామ సభకు హాజరై దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో పీడీ కిరణ్‌కుమార్, డీఎస్పీ నాగభూషణం పాల్గొన్నారు.

సూర్యాపేట రూరల్ : అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని జడ్పీ సీఈఓ సురేశ్‌కుమార్ అన్నారు. మండలంలోని టేకుమట్ల, ఎర్కారం గ్రామాల్లో దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జడ్పీటీసీ జీడి భిక్షం, ఇరిగేషన్ ఈఈ భద్రూనాయక్, ఎంపీడీఓ శ్రీనివాస్‌రావు, తాసీల్దార్ శ్యామ్‌సుందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రతి దరఖాస్తు ఆన్‌లైన్ : కలెక్టర్

బొడ్రాయిబజార్ : ప్రభుత్వ పథకాలకు అర్హులైన వారంతా శనివారం సాయంత్రం వరకు ఆయా గ్రామాలు, వార్డుల్లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన గ్రామ సభల్లో దరఖాస్తులు అందజేయాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ తెలిపారు. సూర్యాపేట పట్టణంలోని పలు వార్డుల్లో దరఖాస్తుల స్వీకరణను పరిశీలించి మాట్లాడారు. ప్రతి దరఖాస్తును ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ మేరకు అధికారులకు శిక్షణ పూర్తి చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి.రామానుజులరెడ్డి, కౌన్సిలర్లు కట్కూరి కార్తీక్‌రెడ్డి, అనంతుల యాదగిరి, పంతంగి దశరథ, తన్వీర్, అక్కిరెడ్డి ఉపేంద్రారెడ్డి, భాయ్, ఫరీదుద్దీన్ పాల్గొన్నారు.


అర్వపల్లి : తిమ్మాపురంలో మహిళ నుంచి దరఖాస్తు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

గరిడేపల్లి : సర్వారంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఆర్‌డీఓ జగదీశ్వర్‌రెడ్డి

హుజూర్‌నగర్/గరిడేపల్లి : ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొందేందుకు అర్హులు ప్రతి ఒక్కరూ ప్రజా పాలనలో దరఖాస్తులు అందజేయాలని హుజూర్‌నగర్ ఆర్‌డీఓ జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. హుజూర్‌నగర్‌లోని 27వ వార్డులో, గరిడేపల్లి మండలంలోని సర్వారంలో దరఖాస్తుల స్వీకరణను ఆయన పరిశీలించి మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, కౌన్సిలర్ యరగాని గురవయ్య, తాసీల్దార్ కవిత, ఇన్‌చార్జి ఎంపీడీఓ వనజ, ఎంపీఓ మౌలానా పాల్గొన్నారు.

మఠంపల్లి : మండలంలోని మట్టపల్లి, లాలితండా, తుమ్మలతండా, భీమ్లాతండాలో ప్రజా పాలన దరకాస్తులు అధికారులు స్వీకరించారు. ఏడీ సంధ్యారాణి, తాసీల్దార్ మంగా రాథోడ్, ఎంపీడీఓ జానకిరాములు, ఏపీఓ ఉమ, సర్పంచ్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

మేళ్లచెర్వు : మండలంలోని ఎర్రగట్టు తండా, మంగలికుంటతండాలో దరఖాస్తుల స్వీకరణను అధికారులు ప్రారంభించారు. కార్యక్రమాల్లో తాసీల్దార్ జ్యోతి, ఎంపీడీఓ ఇసాక్‌హుస్సేన్, ప్రత్యేక అధికారులు శ్రీధర్, వెంకయ్య పాల్గొన్నారు.

ఆత్మకూర్.ఎస్ : మండలంలోని బోట్య తండా, నసీంపేట, కోటినాయక్‌తండా, దాచారం గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభలో తాసీల్దార్ సీహెచ్.కృష్ణయ్య, ఎంపీడీఓ మల్సూర్‌నాయక్ దరఖాస్తులు స్వీకరించారు. మండల ప్రత్యేక అధికారులు నాగేంద్రశర్మ, వెంకట్‌రెడ్డి, డీటీ పుష్ప, ఏఓ దివ్య, ఏఈ గౌతమ్, ఎస్ఐ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో అధికారులు శ్రద్ధ వహించాలి

● ఎమ్మెల్యే మందుల సామేల్

నూతనకల్, జనవరి 5 : ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ భూరెడ్డి కళావతీసంజీవరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముఖ్యంగా రహదారులు, విద్య, వైద్య రంగాల్లో సమస్యలు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. యాసంగి సీజన్‌లో నియోజక వర్గానికి కాళేశ్వరం జలాలు అందేలా చూడాలని ఎస్సారెస్పీ అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ నీళ్లను సక్రమంగా సరఫరా చేయాలన్నారు. శాఖల వారీగా సమీక్ష నిర్వహించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, తాసీల్దార్ శ్రీనివాస్ రావు, ఎంపీడీఓ ఇందిర, సర్పంచులు తీగల కరుణశ్రీగిరిధర్‌రెడ్డి, బొల్లెపల్లి అశోక్, గోరుగంటి ఉష, కుందెన అమ్మక్క, ఎంపీటీసీలు పన్నాల రమామల్లారెడ్డి, గాడ్దుల రజిత, మున్న లక్ష్మి పాల్గొన్నారు.

మద్దిరాల : ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గుడ్ల ఉపేంద్రావెంకన్న అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు చేసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. గుమ్మడవెల్లి గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణంలో జరిగిన అవకతవకల మీద విచారణ చేపట్టి వారం రోజుల్లో బిల్లులను రికవరీ చేయాలని ఆదేశించారు. సమావేశంలో జడ్పీటీసీ కన్న సురాంబవీరన్న, ఎంపీడీఓ సరోజ, తాసీల్దార్ అమీన్‌సింగ్ పాల్గొన్నారు.

గోదాదేవికి హారతి ఇస్తున్న అర్చకులు

గోదాదేవికి అభిషేకం

మేళ్లచెర్వు, జనవరి 5 : ధనుర్మాస వేడుకలో భాగంగా స్థానిక వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం గోదా అమ్మవారికి అభిషేక పూజలను వేదమంత్రాల నడుమ శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో అర్చకులు సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణ, వరప్రసాదాచార్యులు, శ్రీనివాసాచార్యులు భక్తులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ రూరల్ : మండలంలోని బూరుగడ్డలో గల ఆదివరాహలక్ష్మి నరసింహ వేణుగోపాలస్వామి ఆలయంలో గోదా అమ్మవారికి సుప్రభాత సేవ, ఆరాధన, అభిషేకం, అష్టోత్తర, శతనామావళి, గోత్రనామాలు, సేవాకాలం, మంగళాశాసనం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ లక్ష్మణ్‌రావు, ఆలయ చైర్మన్ సైదులు, ధర్మకర్తలు కుసేల్, కిట్టయ్య పాల్గొన్నారు.

వ్యవసాయ మోటార్ కేబుల్ వైర్ల చోరీ ముఠా అరెస్ట్

● ఐదుగురు అరెస్ట్

కేసు వివరాలు వెల్లడిస్తున్న ఏఎస్పీ నాగేశ్వర్‌రావు

గరిడేపల్లి, జనవరి 5 : రైతుల వ్యవసాయ పొలాల్లో విద్యుత్ మోటార్‌ల కేబుల్ వైరలు, ఇతర సామగ్రిని దొంగిలించి అమ్ముకుంటున్న దొంగల ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. కేసు వివరాలను శుక్రవారం గరిడేపల్లి పోలీస్ స్టేషన్‌లో జిల్లా అడిషినల్ ఎస్పీ మేకా నాగేశ్వర్‌రావు వెల్లడించారు. సాగర్ ఎడమ కాల్వ పరిధిలోని పలు గ్రామాలకు చెందిన రైతుల పొలాల్లో విద్యుత్ మోటార్లకు సంబంధించిన కేబుల్ వైరలు, కాల్వ తూములకు గల గేట్లకు సంబందించిన ఇత్తడి వార్మ్‌వీల్స్, కవర్స్, పెద్ద బేరింగులు ఇటీవల కాలంలో చోరీకి గురయ్యాయి. బాధిత రైతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి దొంగల ముఠాను గుర్తించి అరెస్ట్ చేసినట్లు తెలిపారు. సాగర్ తిరుమలగిరి మండలం నేతాపురం గ్రామానికి చెందిన పసుపులేటి రాంబాబు, బుర్రి బంగారు, అవిరెండ్ల రిత్విక్, తన్నీరు నర్సింహ, తన్నీరు అంజి, పొదిల నవీన్, నిడమనూరు మండలం కుంటిగొర్లగూడెం గ్రామానికి చెందిన సంద్రాల అశోక్, సంద్రాల సైదులు ముఠాగా ఏర్పడి సాగర్ ఎడమ కాల్వ పరిధిలోని మిర్యాలగూడ, మునగాల, ఖమ్మం, గరిడేపల్లి, ముదిగొండ తదితర ప్రాంతాల్లో సంచరిస్తూ కొన్నేండ్లుగా దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఇటీవల సైతం 23 ప్రాంతాల్లో తూముల గేట్లకు బిగించే బేరింగులు, వ్యవసాయ మోటార్ కేబుల్ వైర్లు దొంగిలించినట్లు చెప్పారు. వాటిని వేములపల్లి, కేశరాజుపల్లి గ్రామాల్లోని వ్యక్తులకు అమ్మినట్లు వెల్లడించారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు అప్పన్నపేట సమీపంలో రెండు బైక్‌లు, ఆటోపై వస్తున్న ముఠా సభ్యుల్లోని ఐదుగురిని అరెస్ట్ చేయగా మరో ముగ్గురు పరారీలో ఉన్నారు. నిందితుల వద్ద నుంచి ఆటో, రెండు బైక్లు, ఐదు కేజీల రాగి వైర్, రూ.6.75 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన ఐదుగురితో పాటు వీరు దొంగిలించిన సామగ్రిని కొనుగోలు చేసిన మరో ఇద్దరు వ్యక్తులను సైతం అరెస్ట్ చేసి మొత్తం ఏడుగురిని రిమాండ్‌కు పంపించినట్లు పేర్కొన్నారు.

సమావేశంలో కోదాడ డీఎస్పీ ప్రకాశ్, హుజూర్‌నగర్ సీఐ రామలింగారెడ్డి, గరిడేపల్లి ఎస్ఐ వెంకట్‌రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రాములు, లక్ష్మీనర్సయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

10న అక్షర సంక్రాంతి సంబురాలు

సమావేశంలో పాల్గొన్న అక్షర ఫౌండేషన్ సభ్యులు

సూర్యాపేట అర్బన్, జనవరి 5 : అక్షర ఫౌండేషన్, ఎస్‌కేఆర్ కన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యంలో ఈ నెల 10న అక్షర సంక్రాంతి సంబురాలు నిర్వహిస్తున్నట్లు అక్షర ఫౌండేషన్ చైర్మన్ యాస రామ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సంబురాల్లో భాగంగా ముగ్గుల పోటీలు, కోలాటం, గాలిపటాలు ఎగురవేయుట పోటీలతో పాటు చిన్నారులకు రేగి పండ్లు పోయడం, గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసు కీర్తనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రథమ బహుమతిగా రూ.3,116, ద్వితీయ రూ.2,516, తృతీయ రూ.2,016, కన్సోలేషన్ రూ.1,516 అందించనున్నట్లు చెప్పారు. పోటీలను జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ బతుకమ్మ ఘాట్ వద్ద ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఇంటింటికీ అయోధ్య రామయ్య అక్షింతలు

నడిగూడెం : ఇంటింటికీ అయోధ్య రామమందిర అక్షింతలను పంపిణీ చేస్తున్న రామ భక్తులు

నేరేడుచర్ల, జనవరి 5 : అయోధ్య రామ మందిరంలో విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా కలశాలలో పంపించిన అక్షింతలను శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో భక్తులు ఇంటింటికీ పంపిణీ చేశారు. అక్షింతలతో పాటు రామ మందిరం చిత్రపటం, వివరాలతో కూడిన కరపత్రాన్ని అందజేశారు.

నడిగూడెం : అయోధ్య రామ మందిర అక్షింతలను మండల కేంద్రంతో పాటు రత్నవరంలో రామ భక్తులు ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ 22న అయోధ్యలో రామాలయ ప్రాణ ప్రతిష్ఠ అనంతరం ప్రతి ఇంట్లో దీపాలను వెలిగించి అక్షింతలను తలపై వేసుకోవాలని సూచించారు.

సైంటిఫిక్ రంగోలితో శాస్త్రీయ పరిజ్ఞానం పెంపు

● హెచ్ఎం పద్మ

సైంటిఫిక్ రంగోలి మహోత్సవంలో పిరియాడిక్ టేబుల్ వేసిన విద్యార్థులు

సూర్యాపేట అర్బన్, జనవరి 5 : విద్యార్థుల్లో శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు సైంటిఫిక్ రంగోలి మహోత్సవం ఎంతగానో తోడ్పడుతుందని జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం గోలి పద్మ అన్నారు. సూర్యాపేట జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జన్య సైంటిఫిక్ రంగోలి మహోత్సవం, సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించి మాట్లాడారు. జన్య ల్యాబ్ ఇన్ ఏ బాక్స్ కార్యక్రమంలో భాగంగా జన్య ఫౌండేషన్, సువేన్ సంయుక్త ఆధ్వర్యంలో సమకూర్చిన భోదన, అభ్యసన పరికరాలతో తరగతి గదిలో కృత్యాల ద్వారా నేర్చుకున్న సైన్స్, గణితం అంశాలను విద్యార్థులు ముగ్గుల రూపంలో ప్రదర్శించారు. మానవ శరీరంలోని వివిధ అవయవాలను రంగోలి రూపంలో వేసి ఆకట్టుకున్నారు.. కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక సిబ్బంది, జన్య ఫౌండేషన్ సభ్యులు శివకుమార్, అక్బర్, సువేన్ ట్రస్ట్ నిర్వాహకులు వెంకట్‌రెడ్డి, సైదులు పాల్గొన్నారు.

సఫాయిబావి పూడికతీత

సఫాయిబావి వద్ద క్రేన్ సాయంతో పూడికతీత పనులు చేస్తున్న కూలీలు

పాలకవీడు, జనవరి 5 : హిందూ ముస్లిం ఐక్యతకు ప్రతీకైన జాన్‌పహాడ్ దర్గా వద్ద గల పవిత్ర సఫాయిబావి పూడికతీత పనులు దాత యరగొర్ల సైదులు సహకారంతో శుక్రవారం ప్రారంభమయ్యాయి. మండలంలోని సజ్జాపురం గ్రామానికి చెందిన యరగొర్ల సైదులు హైదరాబాద్‌లో సీఐగా పని చేస్తున్నారు. ఉర్సుకు వచ్చే భక్తులు స్నానాలు చేయడానికి వీలుగా తనవంతుగా సొంత ఖర్చులతో బావి పూడికతీత చేపట్టినట్లు ఆయన తెలిపారు. దర్గా ముజావర్ జానీ, గ్రామస్తులు దాతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ నాగభూషణం

రెచ్చగొట్టేలా పోస్టులు పెడితే కఠిన చర్యలు

● డీఎస్పీ నాగభూషణం

అర్వపల్లి, జనవరి 5 : సోషల్ మీడియాలో ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ నాగభూషణం అన్నారు. శుక్రవారం అర్వపల్లి పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పది రోజుల్లో పలు గ్రామాల వాట్సాప్ గ్రూపుల్లో రెచ్చగొట్టేలా పోస్టులు పెట్టడం వల్ల రెండు కేసులు నమోదైనట్లు తెలిపారు. ఇలాంటి వ్యాఖ్యలు ఏ గ్రూపులో పోస్ట్ చేసినా గ్రూప్ అడ్మిన్‌తో పాటు పోస్ట్ పెట్టిన వ్యక్తిపై కేసు నమోదు చేయడంతో పాటు మొబైల్‌ను సీజ్ చేయనున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఎస్ఐ అంజిరెడ్డి ఉన్నారు.

ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడిగా రాజన్నమాదిగ

రాజయ్య

బొడ్రాయిబజార్, జనవరి 5 : మహాజన సోషలిస్ట్ పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా జిల్లా కేంద్రానికి చెందిన యాతాకుల రాజన్నమాదిగ ఎన్నికయ్యారు. శుక్రవారం స్థానిక బాబు జగ్జీవన్‌రామ్ భవన్‌లో ఏర్పాటు చేసిన ఎంఎస్పీ సమావేశంలో ఈ మేరకు ఎన్నుకున్నట్లు ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా ఇన్‌చార్జి తూరుగంటి అంజన్న తెలిపారు. జిల్లా అధికార ప్రతినిధిగా ఏపూరి రాజు, ఉపాధ్యక్షులుగా పాల్వాయి బాలయ్య, సిద్దెల శ్రీను, ప్రధాన కార్యదర్శిగా కొత్తపల్లి అంజయ్య, దాసరి వెంకన్న, కార్యదర్శులుగా పుట్టల మల్లేశ్, కందుకూరి శ్రీనివాస్, బచ్చలకూరి ప్రసాద్, బొడ్డు కుటుంబరావు, ప్రచార కార్యదర్శిగా దైద వెంకన్న, పొలెపాక అంజయ్య, ఎడవెల్లి చంద్రయ్య, కస్తల వెంకటేశ్వర్లు, నకిరేకంటి రవి, సహాయ కార్యదర్శిగా సిద్దల వెంకటి ఎన్నికయ్యారు.

సెంటిమెంట్‌తో బీజేపీ రాజకీయం

● సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సైదులు

మోతె, జనవరి 5 : సార్వత్రిక ఎన్నికల వేళ అయోధ్య రామ మందిరాన్ని సెంటిమెంట్‌గా ఉపయోగించుకొని రాజకీయ లబ్ధి పొందాలని బీజేపీ చూస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మట్టిపెల్లి సైదులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీని గద్దె దించేందుకు ఇండియా కూటమి ఏర్పడినట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యుడు గుంటగాని ఏసు పాల్గొన్నారు.

నేడు సూర్యాపేటకు దేవనాథ జీయర్‌స్వామి రాక

బొడ్రాయిబజార్, జనవరి 5 : జిల్లాలో పర్యటిస్తున్న త్రిదండి దేవనాథ జీయర్ స్వామి శనివారం సాయంత్రం సూర్యాపేట పట్టణానికి చేరుకుని వేంకటేశ్వరస్వామి, వేణుగోపాలస్వామి దేవాలయాలను సందర్శించనున్నట్లు ఆయా ఆలయాల ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు, మురళీధరచార్యులులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు.

గురుకులాల ఉమ్మడి ప్రవేశ పరీక్షపై ప్రచారం

నడిగూడెం, జనవరి 5 : గురుకుల పాఠశాలలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ధనవి జయలక్ష్మి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో గురుకులాల్లో నిర్వహించే ఐదో తరగతి ఉమ్మడి ప్రవేశ పరీక్షపై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గురుకులాల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రచార కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రవికృష్ణ, నాగరాజు, కోటయ్య పాల్గొన్నారు.